# 13

# క్రీస్తు సంఘమునకిచ్చిన వరములను గ్రహించుట

## (4:7-16)

మొదటి శతాబ్దములో, క్రొత్త నిబంధన వ్రాయబడుచుండిన రోజుల్లో, శిశు దశలో నుండిన సంఘము సరైన విధంగా పనిచేయుటకు సహాయకరముగా నుండునట్లు దానికి ప్రత్యేక వరములు అవసరమై యుండినవి. క్రొత్త నిబంధన వ్రాయబడుట పూర్తి చేయబడినప్పుడు, ఈ ప్రత్యేక వరముల అవసరత యిక మీదట లేకుండింది మరియు అవి గతించిపోవును.

ఈ ప్రత్యేక వరములు, అక్షరాలా "ఆధ్యాత్మికమైనవి" (*pneumatikos*) అని పిలువబడినవి, 1 కొరింథీయులకు 12:1–31లో పేర్కొనబడి క్రమబద్ధీకరణ జాబితాగా ఇవ్వబడినవి. సంఘమును ఏకము చేయుచు దానిని ఆధ్యాత్మికంగా వికసింపజేయుటకు అవి రూపొందింపబడినవి; కానీ కొరింథీయులు వాటిని విభజనలకు వాడుకొనుచుండిరి, కాబట్టి వారికి వాటి ప్రయోగము గూర్చిన నియమనిబంధనలను తెలియజెప్పవలెనని పౌలునకు ప్రోత్సాహకమిచ్చిన వాస్తవము ఇదే.

"ఆధ్యాత్మికమైనవి" ఇతరులకు అపొస్తలులు వారిపై చేతులుంచుట ద్వారా ఒసగబడినవి. అపొస్తలుల కార్యములు 6:1–6 ప్రకారము, యెరూషలేము సంఘములో ప్రత్యేకమైన పనుల కొరకు ఏడుగురు పురుషులు ఏర్పరచుకొనబడిరి, గనుక అపొస్తలులు "వారి మీద తమ చేతులుంచిరి." వీరిలో స్తెఫెను ఒకడు, అతడు "ప్రజల మధ్య మహత్కార్యములను గొప్ప సూచక క్రియలను" చేయగలవాడై యుండెను (అపొస్తలుల కార్యములు 6:8). ఫిలిప్పు మరొకడు, ఈయన సమరయ పట్టణములో బోధించుచుండిన తన సందేశము సక్రమమైనదని స్థిరీకరించుకొనుటకు సూచన క్రియలను చేయుచుండెను (అపొస్తలుల కార్యములు 8:6). ఈ సందేశములు విన్న సమరయులు క్రీస్తు నంగీకరించిన విషయాన్ని యెరూషలేములోని అపొస్తలులు తెలిసికొనినప్పుడు, ఈ నూతన విశ్వాసులపై చేతులుంచుట ద్వారా వారికి ఆత్మ వరములు యిచ్చుటకు అపొస్తలులు పేతురు మరియు యోహానును సమరయకు పంపించారు. అయితే అపొస్తలులు ప్రయాణమై సమరయకు రావలసిన శ్రమ తీసికొనకుండునట్లు ఫిలిప్పే ఈ వరములను సహోదరులకు ఎందుకివ్వలేదు? అపొస్తలులు మాత్రమే ఇతరులకు ఈ వరములను యిచ్చుటకు సమర్థులై యుండిరనునది దీనికి సామాన్య సమాధానమై యున్నది.

"*నా హస్తనిక్షేపణము వలన నీకు కలిగిన* దేవుని కృపావరము ప్రజ్వలింప జేసుకొనుమని" పౌలు 2 తిమోతి 1:6లో వ్రాసినప్పుడు ఆయన ఆత్మ వరము గూర్చి చెప్పుచుండెను (ఉద్ఘాటన గమనించండి). 1 తిమోతి 4:14లో కూడ పౌలు ఈ ప్రత్యేక లక్షణములను ప్రస్తావించుచుండెను: "పెద్దలు హస్తనిక్షేపణము చేయగా, ప్రవచన మూలమున నీకు అనుగ్రహింపబడి నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము." "పెద్దలు" అను మాట సంఘ పెద్దలను సూచిస్తుంది. అలాగైతే, సంఘ పెద్దలు సహితము

ఈ వరములను ఒసగవచ్చునని దీని అర్థమా? తిమోతికి ఇవ్వబడిన వరము "నా హస్తనిక్షేపణము వలన" కలిగినదని పౌలు చెప్పుచున్నప్పుడు, పౌలు *dia* అన గ్రీకు ఉపసర్గ పదమును ప్రయోగించాడు, "... నుండి కలుగుచున్నది," "ఒక చర్య యొక్క సాధనము లేక ఉపకరణము" అని దీని అర్థము.[1] ఏది ఏమైనా, "పెద్దలు హస్తనిక్షేపణము చేయగా" వరము కలిగినదని పౌలు తిమోతి విషయంలో చెప్పుచున్నప్పుడు, "...తో గల సంబంధము" లేక "తో కూడ కలిసియున్నది" అని సూచిస్తూ, ఆయన *meta* అను గ్రీకు ఉపసర్గ పదమును ప్రయోగించాడు.[2] తిమోతికి ఆత్మ వరము పౌలు చేత లేక పౌలు ద్వారా ఇవ్వబడింది; సంఘ పెద్దలు హస్తనిక్షేపణము చేయుట, కరచాలనము చేయబడు రీతిలో లేక "దేవుడు నిన్ను దీవించుగాక" అని చెప్పినట్లు మామూలుగా వరముతో కూడ కలిసియుండింది. ఆత్మ వరములు అపొస్తలుల చేత మాత్రమే ఒసగబడినవి.

ఈ ఆత్మ వరములు ఎంత కాలము ఇవ్వబడుచుండవలెను? ఈ వరములు అపొస్తలుల హస్తనిక్షేపణము ద్వారా ఇవ్వబడినందునుబట్టి, మరియు గ్రహీతల చేత ఇతరులకు అందజేయబడవు కాబట్టి, చివరి అపొస్తలుని మరణానంతరము ఈ వరములు అవసరముండవు సరికదా, ఇవ్వబడనూ లేవు గనుక ఇది చర్చనీయాంశముగా మిగిలిపోతుంది. ఈ పాటికి, క్రొత్త నిబంధన పూర్తి చేయబడి బాల్య దశలో ఉండిన సంఘమునకు ఇవ్వబడిన ప్రత్యేక వరముల ఉద్దేశమును నెరవేర్చియుంటుంది.

క్రీస్తు సంఘమునకు ఒసగిన వరములు అన్నీ కూడ "ఆధ్యాత్మికమైనవి" కావు, లేక అవి అద్భుతకరమైనవి కూడా కావు. పేర్కొనబడిన వరములతోపాటు, కొన్ని సామాన్యమైన మరియు కొనసాగుచుండు వరములను క్రీస్తు సంఘమునకు ఇచ్చాడు.

## విజయీభవుడైన క్రీస్తు వరమల నొసగుచున్నాడు (4:7-10)

**7అయితే మనలో ప్రతివానికి క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణముచొప్పున కృప యియ్యబడెను. 8అందుచేత ఆయన ఆరోహణమైనప్పుడు, చెరను చెరగా పట్టుకొనిపోయి మనుష్యులకు ఈవులను అనుగ్రహించెనని చెప్పబడియున్నది. 9ఆరోహణమాయెననగా ఆయన భూమియొక్క క్రిందిభాగములకు దిగెననియు అర్థమిచ్చుచున్నదిగదా. 10దిగినవాడు తానే సమస్తమును నింపునట్లు ఆకాశమండలము లన్నింటికంటె మరి పైకి ఆరోహణమైన వాడునై యున్నాడు.**

**వచనములు 7, 8.** వరములన్నియు సామూహికంగా, **క్రీస్తు వరములని** పిలువబడుచున్నవి (4:7). సంఘమునకు అవసరమై యుండిన వాటిని క్రీస్తు ఇచ్చాడు. అది **కృపతో** కూడిన వరమై యుండింది, అనగా అది ఆర్జింపబడలేదు లేదా యోగ్యముగా సంపాదింపబడలేదు, కానీ యేసు క్రీస్తు చేత సంఘమునకు ఉచితంగా ఇవ్వబడింది.

గొప్ప విజయ సందర్భమును సద్వినియోగము చేసుకొంటూ పౌలు ఈ వరముల గూర్చి వివరించాడు. 8వ వచనములోని ఉల్లేఖనము కీర్తనలు 68:18లో నుండి తీసికొనబడింది, అయితే కీర్తనలో వ్రాయబడి యున్న దానికిని ఇచ్చట ఉల్లేఖించి చెప్పబడిన దానికిని కొన్నే అయినా చెప్పుకోదగినన్ని తెడాలున్నాయి. (1) దేవుడు "ఆరోహణుడగుచున్నాడని" కీర్తన చెప్పుచున్నది, ఇది బహుశా దేవుడు పాత నిబంధనలోని తన ప్రజలతో కూడ

ఆయన సీయోను పర్వతముపై నివసించుటను సూచింపవచ్చును. (2) దేవుడు కానుకలు "తీసికొని యున్నాడని" కీర్తన చెప్పుచున్నది. ఎఫెసీ పత్రికలో, దేవునికి సంబంధించినంత వరకు లేఖనాలు **కానుకలను** ఆశించాయని చూపిస్తూ, కీర్తనను పౌలు క్రీస్తునకు అన్వయించుచుండెనని స్పష్టమగుచున్నది. ఏది ఏమైనా, క్రీస్తు ఇచ్చుచుండెను గనుక పాత నిబంధన ప్రస్తావన ప్రకారము ఆయన కానుకలు తీసికొనుచుండలేదు. ఇంకా, క్రీస్తు వరములు **ఆయన ఆరోహణమైన** *తరువాత,* అనగా క్రీస్తు మరణించి పునరుత్థానుడైన దరిమిలా దేవుని కుడి పార్శ్వమును మహిమపరచబడిన తరువాత ఇవ్వబడినవని చూపించుటకు కీర్తనలోని ఉల్లేఖనము పౌలు చేత ఉపయోగింపబడింది. ఈ రెండవ విషయము కీర్తనను అన్వయించుటలో ఎటువంటి సమస్యను సృష్టించుట లేదు, కానీ కానుకలు ఇచ్చుట లేదా తీసుకొనుట గూర్చిన మాటేమిటి?

కీర్తన 68, ధర్మశాస్త్రమును దేవుని యొద్ద నుండి అందుకొని ఆ మీదట దానిని ఇశ్రాయేలు ప్రజలకు ఇచ్చుటకు[3] మోషే సీయోను పర్వతము మీదికి వెళ్లుటను సూచిస్తుందని యూదుల టార్గములు[4] ఘోషించాయి. టార్గములు, తీసికొనుట గూర్చిన అవగాహనను హెబ్రీమూల గ్రంథ పాఠములోను, LXX లోను, ఇచ్చివేయుటగా మార్చివేసాయి, గనుక మోషే ధర్మశాస్త్రమును ఇశ్రాయేలీయులకు ఇచ్చుచుండినట్లు చిత్రీకరించాయి. ఎఫెసీ పత్రికలో పౌలు చేస్తున్నది కూడా ఇదే అని అగుపిస్తుంది, ఏలయనగా ఆయన ఉద్ఘాటన క్రీస్తు ఆరోహణమగుట మరియు సంఘమునకు వరముల నిచ్చుటపై ఉన్నది. నిస్సందేహంగా, టార్గములు పౌలుకు సుపరిచితమైన గ్రంథాలై యుండును, గనుక పరిశుద్ధాత్మ తనను తాను ఉల్లేఖించునప్పుడు సర్దుబాట్లు చేయగలడని మనము గుర్తుంచుకొనవలెను, అదంతా, "దేవుడు ఇశ్రాయేలీయులతో కూడ తన నివాస స్థానమును తీసికొనుటకు సీనాయి పర్వతమునకు ఆరోహణుడైనప్పుడు, ఇశ్రాయేలీయులు ఆయనను ఆరాధిస్తూ ఆయనను సేవించుట ద్వారా తమ కానుకలిచ్చారని చూపించుటకు దావీదు ఈ కీర్తనను రచించునట్లు నేను అతనికి నడిపింపు నిచ్చాను. క్రీస్తు దేవుని కుడి పార్శ్వమనకు ఆరోహణమైన విషయం మరియు, సంఘమునకు ఒసగిన వరముల గూర్చి పౌలు నొక్కివక్కాణించుటకు ఈ కీర్తనను ఉపయోగించుకొనునట్లు నేను ఆయనకు కూడ ప్రేరేపణ కలుగజేసానని" పరిశుద్ధాత్మ సెలవిచ్చుచున్నట్లుగా ఉన్నది. 68వ కీర్తన ఎఫెసీ పత్రికలో ప్రయోగింపబడుట దాని అనువాదము కంటె ముఖ్యంగా అన్వయమునకు సంబంధించిన విషయమై యున్నది, గనుక పౌలు ఇటువంటి వర్తింపును అన్వయించునట్లు అతడు పరిశుద్ధాత్మ చేత నడిపింపబడ్డాడు.[5]

కీర్తనలు 68:18, బహుశా అపొస్తలుల కార్యములు 2:33నకు అలంబన మిచ్చుచుండవచ్చును కాబట్టి, పెంతెకొస్తు దినాన సంభవించిన సంఘ ఆరంభమునకు సంబంధించినదై యుంటుంది. క్రీస్తు అదివరకే ఆరోహణుడయ్యాడు, గనుక ఆయన ఆ దినాన విధేయులై యుండిన విశ్వాసులపై రక్షణ మరియు పరిశుద్ధాత్మ యను వరములను కుమ్మరించాడు (అపొస్తలుల కార్యములు 2:38). మహిమపరచబడిన క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున ఉండి సంఘమునకు అవసరమై యుండిన ప్రతీ విషయమును ఆ నాటి అపొస్తలుల కార్యములు 2 మొదలుకొని ఈ నాటి వరకును, దీనికి ఆవల కొరకును ఇచ్చాడు.

**చెరను చెరగా పట్టుకొనిపోయెను**, ఈ సందర్భములో, క్రీస్తు తన సిలువ మరణము

మరియు ఖాళీ సమాధి ద్వారా పాపమును, మరణమును, మరియు సమాధిని జయించాడను వాస్తవమును సూచిస్తుంది. ప్రాచీన పరిపాలకులు వారితో కూడా ఉండిన ఖైదీలతో తమ స్వస్థలమునకు తిరిగి వచ్చుచుండినప్పుడు ఆయన ఈ శత్రువులను చెరగా పట్టుకొనిపోయినట్లు చిత్రీకరింపబడి యున్నాడు. తన పునరుత్థానము తరువాత, క్రీస్తు విజయోత్సవముతో తిరిగి పరలోకమునకు వెళ్లాడు (1:20, 21 చూడుము). పూర్వము పాపములో బందీలై యుండినవారు శాశ్వతంగా క్రీస్తును సేవించునట్లు విడుదల గావింపబడ్డారు. వారు క్రీస్తు దాసులై యున్నారని పౌలు తనను గూర్చియు ఇతరుల గూర్చియు ప్రస్తావించాడు (రోమీయులకు 1:1; ఫిలిప్పీయులకు 1:1; తీతు 1:1). "దాసుడు," *doulos* యొక్క అనువాదమై యుండి, "బానిస, అనగా మరొకనికి శాశ్వత బానిసత్వ సంబంధములో ఉన్నవాడని" అర్థమిస్తుంది.[6] ఈ అవగాహనతో, క్రైస్తవులు క్రీస్తు యొక్క చెరయై యున్నారని చెప్పుకొనవచ్చును.

**వచనములు 9, 10.** నడుమ చేర్చబడిన వాంగ్మూలముగా, ఉద్ఘాటన క్రీస్తు ఆరోహణము మరియు సంఘమునకు ఆయన వరముల నిచ్చుటపై ఉన్నది. క్రీస్తు ఇహలోకములో జీవించి, మన పాపముల కొరకు తన ప్రాణము నర్పించి, తిరిగి లేచుటకు పరలోకము నుండి **దిగెను**. **ఆయన** ఇప్పుడు **ఆరోహణమాయెను** గనుక మరొక పర్యాయము, "సమస్తము కంటెను హెచ్చుగా" పరలోకములో ఉన్నాడు (1:20, 21).

ఆయన మరణించినప్పటి నుంచి పునరుత్థానుడగునంత వరకు పాతాళము ఆయనకు బసయై యున్నట్లు క్రీస్తు **భూమి యొక్క క్రింది భాగములకు** దిగెనని వివరించుటకు చేయబడు ఏ ప్రయత్నమైనను (అపొస్తలుల కార్యములు 2:27 చూడుము), పౌలు ఉద్ఘాటనను ఉల్లంఘించుట యౌతుంది. అదే విధంగా, మనము ఈ వాక్యభాగాన్ని అర్థంచేసుకొనడానికి ఆయన శరీరధారియై దిగివచ్చిన విషయమునకును, ఆయన పెంతెకొస్తు దినాన ఆత్మరూపియై దిగివచ్చిన విషయమునకును గల తేడాను మనము విలక్షణముగా పరిగణించ నవసరము లేదు. క్రీస్తు తన ప్రాణము నర్పించుటకు భూలోకమునకు దిగివచ్చి సంఘమునకు వరములను పంపించుటకు పరలోకమునకు ఆరోహణమాయెననునది పౌలు చెప్పుచుండిన విషయమై యుండింది. "సంఘమునకు వరముల నిచ్చుచు అది తన వంతు పాత్రను వహించునట్లు దానిని సన్నద్ధము చేయుటలో తన **ఆత్మ** చేత కార్యశీలుడుగా నున్నవాడును, ఆయన పరలోకమునకు ఆరోహణుడగుటనుబట్టి విశ్వవ్యాప్తియైనవాడును ఒక్కడే."[7]

**ఆకాశమండలము లన్నిటికంటె మరి పైకి** కీర్తనలు 68లో గల "పైకి" (ఆంగ్లము) అను ఉల్లేఖనమునకు (4:8 చూడుము) అనుగుణముగా ఉండి క్రీస్తు వాయుమండలమునకు (విశ్వమునకు) పైన ఉన్నవాడని సూచిస్తుంది. ఆయన సృజింపబడిన సమస్తమునకు పైన ఉన్నవాడు, ఇప్పుడు "దేవుని కుడి పార్శ్వమున" ఉన్నాడు (1:20, 21). ఈ విధంగా హెచ్చింపబడుట క్రీస్తు **సమస్తమును నింపునట్లు** సమర్థవంతునిగా జేయుచున్నది. 1:22, 23లో క్రీస్తు హెచ్చింపబడుట మరియు సార్వత్రిక ఏలుబడి గూర్చి పౌలు చెప్పిన దాని దృష్ట్యా, ఆయన ఆధ్యాత్మిక ప్రదేశములో సార్వభౌమ పరిపాలకుడుగాను, సంఘమునకు శిరస్సు మరియు హితకారిగాను విశాల విశ్వమంతటిని ప్రతి విషయములోను నింపునట్లు ఆయన ఆరోహణము మార్గమును సరాళము చేసినదని మనము గమనించగలము.

## క్రీస్తు అనుగ్రహించిన వరములు (4:13)

**[13]ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను.**

**వచనము 13.** క్రీస్తు భూమి యొక్క క్రింది భాగములకు దిగి, విజయీభవుడైన ప్రభువుగా, ఆయన, సంఘమునకు శిరస్సుగా, తన ప్రజలకు వరముల నొసగునట్లు పరలోకమునకు ఆరోహణమాయెను. ఈ వచనంలో, పౌలు వీటిలోని కొన్ని వరముల జాబితా ఇచ్చాడు.

మొదటిది, **అపొస్తలులు**. క్రీస్తు తన పన్నెండు మంది అపొస్తలులను ఎన్నుకొనినప్పుడు, వారు ప్రత్యేక అర్హతలు కలిగియుండిరి, వాటిలో వారు క్రీస్తు పునరుత్థానమునకు సాక్షులై యుండుట (అపొస్తలుల కార్యములు 1:8, 22, 23; 1 కొరింథీయులకు 9:1, 2) మరియు అద్భుత కార్యములు చేయుట (2 కొరింథీయులకు 12:12) కూడ కలవు. వీరు "పరిశుద్ధాత్మ చేత బాప్తిస్మము పొందిరి" (అపొస్తలుల కార్యములు 1:5), మరియు వారు క్రీస్తు సందేశమును ఇతరులకు అందించుచు అట్టి సందేశమును అద్భుత కార్యముల ద్వారా నిశ్చయపరచునట్లు ఆ శక్తి వారికి అధికారమిచ్చింది (అపొస్తలుల కార్యములు 1:8; 2:1–4; హెబ్రీయులకు 2:3, 4). వారు ఇతరులపై చేతులుంచుట ద్వారా అద్భుతకార్యములు చేయు వరమును వారికి యివ్వగలిగారు (అపొస్తలుల కార్యములు 6:6; 8:6; 2 తిమోతి 1:6).

"అపొస్తలుడు" (*apostolos*) అను పదము *apostellō* యొక్క నామవాచకమై యుండి, *apo* అనగా "నుండి" మరియు *stellō* అనగా "పంపుటకు" కలిసియున్న సంయుక్త క్రియాపదమై యున్నది. కేవలము "నుండి పంపించుటకు" అనునది మాత్రమే అర్థం కాదు; దానిలో ఒక నిర్దిష్టముగా నిర్వచింపబడిన కార్యభారము కలిసియున్నది.[8] క్రీస్తు తన అపొస్తలుల సువార్తను అనగా, దేవుని రాజ్యమును గూర్చిన "సువర్తమానమును" (మత్తయి 10:7; మార్కు 16:15) ప్రకటింపవలసిన కార్యభారమును క్రీస్తు వారికిచ్చాడు. ఈ అపొస్తలులు క్రీస్తు సంఘమునకిచ్చిన వరములలో ఒక వరమై యుండిరి.

"అపొస్తలుడు" అను పదము క్రొత్త నిబంధనలో యేసు ఎన్నుకొనిన పన్నెండు మందికి వర్తించిన దాని కంటె విశాల దృక్పథంతో వినియోగింపబడింది. అటుతరువాత ఇస్కరియోతు యూదా స్థానంలో మత్తీయ ఎన్నుకొనబడినాడు (అపొస్తలుల కార్యములు 1:12–26), మరియు తార్సువాడైన సౌలు (పౌలు) "అకాలమందు పుట్టిన వాని వలె" ఎన్నుకొనబడినాడు (1 కొరింథీయులకు 15:8). అతడు సంఘమును హింసించినందునుబట్టి అపొస్తలులందరిలో అల్పుడై యుండెనని పౌలు తనను గూర్చి చెప్పుకొనుచున్నాడు. అట్లయినను, ఆయన పన్నెండు మంది అపొస్తలుల కంటె తక్కువైనవాడేమీ కాదని రూఢిగా పలికాడు (1 కొరింథీయులకు 15:9; 2 కొరింథీయులకు 11:5; 12:11). ఇతరులు – హెబ్రీయులకు 3:1; గలతీయులకు 1:19; మరియు అపొస్తలుల కార్యములు 14:14 లోని యేసు, యాకోబు (యేసు సహోదరుడు), మరియు బర్నబా – అపొస్తలులని పిలువబడిరి; కానీ, సహజంగానే, పన్నెండు మందిలో ఒకడుగా మత్తీయ లెక్కింపబడినట్లుగా గాక, ఒక ప్రత్యేకమైన కార్యభారముపై పంపబడినవారను అవగాహన చొప్పుననే వారు అపొస్తలులని పిలువబడిరి. అపొస్తలుల తరువాత వారి ఉత్తరాధికారులుండిరని నమ్ముటకు ఎటువంటి

సహేతుకమైన ఆధారము లేదు. పునరుత్థానమునకు అర్హమైన సాక్షులై యున్నారని చెప్పుకొనుటకు అపొస్తలుల కాలము గతించిన తరువాత మరెవరును లేరు. అపొస్తలులు చేసిన పనులు సంపూర్తిగా సాధింపబడినవి, గనుక మొదటి శతాబ్దములో క్రీస్తు అపొస్తలులుగా సేవ చేసినవారు, వారు వహించిన అసమానమైన పాత్రనుబట్టి ఎప్పటికిని గుర్తుండిపోదురు (మత్తయి 19:28; ప్రకటన 21:14 చూడుము).

క్రొత్త నిబంధన **ప్రవక్తలు** దైవ సందేశమును ధైర్యముగా ముందుగానే తెలియజేసినవారై యుండిరి.[9] *Prophētēs*. "ప్రవక్త" అని అర్థమిచ్చు గ్రీకు పదమై యుండి, "మాటలాడు" లేక "ఒక సందేశమును ధైర్యముగా ప్రజలముందుంచు" వాడని గుర్తిస్తుంది.[10] క్రొత్త నిబంధన ప్రవక్తలకు సంబంధించినంత వరకు, దేవుని పక్షాన "ధైర్యముగా ప్రజల ముందు మాటలాడుట" యను అర్థమిచ్చింది. ప్రవక్తలు కొన్ని పర్యాయాలు భవిష్యత్ విషయాలను ముందుగానే తెలియజెప్పినప్పటికిని, దేవుని చిత్తము గూర్చి తెలియజెప్పుట వారి ప్రధాన కర్తవ్యమై యుండింది. క్రొత్త నిబంధనలోని కొందరు ప్రవక్తలుగా నియమింపపబడి యుండిరి: అగబు (అపొస్తలుల కార్యములు 11:27, 28; 21:10, 11), అంతియొకయలోని కొందరు ప్రవక్తలు (అపొస్తలుల కార్యములు 13:1), యూదా మరియు సీల (అపొస్తలుల కార్యములు 15:32), మరియు ఫిలిప్పు యొక్క నలుగురు కుమార్తెలు (అపొస్తలుల కార్యములు 21:9). అపొస్తలులు క్రీస్తు చేత ఎన్నుకొనబడిరి, కానీ క్రొత్త నిబంధన సంఘములో ఒకరు ఒక ప్రవక్త ఎలా అయ్యారో మనకు నిర్దిష్టంగా తెలియజెప్పబడలేదు.

ప్రవచించుట రోమీయులకు 12 మరియు 1 కొరింథీయులకు 12లోని పట్టికలోగల ఆత్మ వరములలో ఒకటై యుండినందు వలనను, ఈ వరములు అపొస్తలులు చేతులుంచుట ద్వారా (4:7పై గల వ్యాఖ్యానము చూడుము) ఇవ్వబడినవని మనము ఒక తుది అభిప్రాయమునకు వచ్చినందు వలనను, క్రొత్త నిబంధన ప్రవక్తలు స్థానిక సంఘంలో "ఆధ్యాత్మిక వికాసము కలిగిస్తూ, సంఘాన్ని హెచ్చరిస్తూ ఆదరించుట" మొ॥ పనుల నిమిత్తము అపొస్తలుల చేత ఎన్నుకొనబడిరని అర్థమగుచున్నది (1 కొరింథీయులకు 14:3). ప్రవచన వరము కలిగియుండినవారు సందేశములను ఇతరుల నోట వినుట ద్వారా లేదా వ్యక్తిగతముగా చేయబడిన అధ్యాయనము ద్వారా కంటే బహుశా పరిశుద్ధాత్మ ప్రేరేపణ ద్వారా పొందియుందురు. వారు దేవుని ప్రత్యక్షతను ప్రకటించునట్లు ప్రవక్తలు ఆది సంఘమునకు క్రీస్తు ఇచ్చిన ఒక వరమై యుండిరి.

అపొస్తలుల వలెనే, వారు ప్రజలకు దేవుని సందేశములను నివేదిస్తూ నిశ్చయపరచుకొనుచుండిన సందర్భములలో ప్రవక్తలు కూడ దైవికమైన శక్తిని ఉపయోగించుకొన్నారు. సంఘము క్రొత్త నిబంధన పూర్తిచేయబడక మునుపే దాని బాల్య దశలో ఎదుగుచు బహుగా అభివృద్ధిచెందుటకు సహాయకరముగా ఉండునట్లు వారు క్రీస్తు ఇచ్చిన వరములై యుండిరి. అప్పటి వరకు, దేవుని సందేశము అపొస్తలులకును ప్రవక్తలకును దేవుని ఆత్మ ద్వారా బయలుపరచబడింది. వారు ప్రచురము చేసిన సందేశము క్రీస్తు సంఘము యొక్క స్థాపనకు సరైన పునాదిగా పనికివచ్చింది (2:20; 3:5 చూడుము). పూర్తి క్రొత్త నిబంధన అందుబాటు లోనికి రాగానే, ప్రేరేపింపబడిన ఈ అధికారపూర్వక ప్రతినిధుల అవసరత నిలిచిపోయింది, ఎందుచేతనంటే ఒక నాడు ప్రేరేపింపబడిందిగా ఉండిన సందేశము ఇప్పుడు శాశ్వతంగా ప్రేరేపింపబడిన ఒక గ్రంథంలో లిఖితమయ్యింది.

**సువార్తికుడు** "సువర్తమానమును మోసికొని వెళ్లుచుండిన వార్తాహరుడు, సువార్త కథను ప్రచురము చేయువాడై" యుండెను.[11] "సువార్త" అని అర్థమిచ్చిన గ్రీకు పదము *euangelion*, క్రీస్తు ద్వారా లభించు రక్షణ "శుభ వార్తను" సూచిస్తుంది.[12] ఈ సందేశమును ప్రచురము చేయుట సువార్తికుని పనియై యుండింది (*euangelizō*). క్రొత్త నిబంధనలో, ఫిలిప్పు ఒక "సువార్తికుడు" అని పిలువబడ్డాడు (అపొస్తలుల కార్యములు 21:8), మరియు "సువార్తికుని పని చేయుమని" తిమోతికి తెలియజెప్పబడింది (2 తిమోతి 4:5). వీరు అపొస్తలులు చేతులుంచుట ద్వారా ఆత్మ వరములు అనుగ్రహింపబడినవారై యుండినప్పటికిని (అపొస్తలుల కార్యములు 6:5, 6; 8:6; 2 తిమోతి 1:6), సువార్త ప్రకటన పనుల విషయంలో వరములు స్వతఃస్సిద్ధమైనవై యుండలేదు. మొదటి శతాబ్దము మొదలుకొని నేటి వరకును, క్రీస్తు సువార్తమానమును ప్రకటించుట, సంఘ కార్యభారమును నిర్వర్తించుటలో అది ప్రాణాధారమైనంతటి ఒక భాగమై యున్నది. మొదటి శతాబ్దము నాటి సువార్తికులు పనిమంతులుగా వారి పనులను చేయగల సమర్థవంతులను గావించుటకు వారు ప్రత్యేకమైన ఆత్మ వరములు ఇవ్వబడినవారై యుండిరి. ఈ నాడు, సువార్తికులు వారి సువర్తమానములను దాని నుంచి ప్రబోధింపవలెనని దేవుడు వారికి ఒక ప్రత్యేకమైన గ్రంథాన్ని, అనగా ప్రేరేపింపబడిన క్రొత్త నిబంధనను ఇచ్చాడు.

సువార్తికులు స్థానిక సంఘములతో కలిసి పనిచేసారు, తిమోతి ఎఫెస్సు పట్టణంలోని సంఘానికి సహాయము చేయవలెనని పౌలు అతనికిచ్చిన ఆదేశములో మనము ఈ విషయాన్ని చూడవచ్చును (1 తిమోతి 1:3, 4). సువార్తికుల పని ఎక్కువగా సువార్తను ప్రకటిస్తూ సంఘములను స్థాపించుటయై యుండినట్లు చూస్తున్నాము (అపొస్తలుల కార్యములు 8:5–12 చూడుము). అపొస్తలులు అన్ని సంఘములతో కలిసి పనిచేసారనియు (2 కొరింథీయులకు 11:28), ప్రవక్తలు అన్ని సంఘములలో పనిచేసారనియు (1 కొరింథీయులకు 12;14), సువార్తికులు సంఘములను స్థాపిస్తూ నూతన సంఘ సమూహములను పెంచిపోషించుచుండిరనియు (తీతు 1:5) చెప్పుకొనవచ్చును.

**కాపరులు** *poimēn* యొక్క ఒక అనువాదమై యుండి, "గొఱ్ఱెలకాపరి" అని అర్థమిచ్చుచున్నది. జీతగాడు గొఱ్ఱెల మంద బెదిరింపబడినప్పుడు పారిపోవును, అయితే గొఱ్ఱెలకాపరి అవసరమైతే, గొఱ్ఱెల కొరకు తన ప్రాణాన్నైనా ఇస్తాడని యేసు చెప్పాడు (యోహాను 10:11–13). నిజమైన గొఱ్ఱెలకాపరి తన గొఱ్ఱెల విషయమై కలిగియుండు ఆందోళన కేవలము వాటిని మేపుటను మించినదై యున్నది. క్రొత్త నిబంధనలో, సంఘములో ఒకే గుంపుకు చెందిన నాయకుల గూర్చి చెప్పుచున్నవి మూడు మాటలు కలవు. వీరు "కాపరులు," "పెద్దలు," మరియు "పైవిచారణకర్తలు." ఎఫెస్సు పట్టణంలోని "సంఘపెద్దలను" కలుసుకొనుట గూర్చి పౌలు వ్రాయుచున్న వృత్తాంతములో ఈ మూడు పదాలు కూడ ప్రయోగింపబడినవి (అపొస్తలుల కార్యములు 20:17, 28). "పెద్దలు" అను పదము *presbuteros* యొక్క అనువాదమై యుండి, "వయస్సు మళ్లినవారి సమావేశమని" అర్థమిచ్చుచున్నది.[13] సంఘమునకు సంబంధించినంత వరకు, విశ్వాసములో, నూతన విశ్వాసులు కాదు, ఎక్కువ పరిణతి చెందినవారని ఈ పదము అర్థమిచ్చుచున్నది (1 తిమోతి 3:6). "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ

మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడని" పౌలు ఎఫెస్సు సంఘంలోని పెద్దలకు ఆదేశించాడు (అపొస్తలుల కార్యములు 20:28). "పైవిచారణకర్తలు" (అధ్యక్షులు) అని అర్థమిచ్చు గ్రీకు పదము *episkopos*, పెద్దలు చేయుచుండు పనులను, అనగా సంఘమును పర్యవేక్షించు పనులను సూచిస్తుంది. పెద్దలు, లేక పైవిచారణకర్తలు, "దేవుని సంఘమును కాయవలసి యున్నదని" కూడ పౌలు అపొస్తలుల కార్యములు 20:28లో చెప్పాడు. ఈ వర్ణన మన దృష్టిని ఎఫెసీయులకు 4వ అధ్యాయం మీదికి మళ్లిస్తుంది: "కాపరులు" "పైవిచారణకర్తలు" మరియు "పెద్దలు"నై యున్నారు.

ప్రతి సంఘములో పెద్దలు నియమింపబడిరని క్రొత్త నిబంధన బోధిస్తుంది (అపొస్తలుల కార్యములు 14:23). ఒక సంఘ సమూహములోని "పెద్దలు" గూర్చిన పదము ఎల్లప్పుడు బహువచనంలోనే ఉండింది, మరియు వారికి ప్రత్యేకార్హతలుండినవి (1 తిమోతి 3:1-7; తీతు 1:5-9). సంఘములు పరిపక్వత చెందుచుండిన కొలది, ప్రతి సంఘము ఒక స్వతంత్ర సంఘమై యుంటూ, దాని పెద్దల నేతృత్వములో క్రీస్తు కొరకు పనిచేయుచుండవలెననునది దేవుని ప్రణాళికయై యుండింది. క్రొత్త నిబంధన సంఘమునకు, స్థానిక సంఘ సమూహమును మించినవి ఇహలోక వ్యవస్థాపక వ్యవస్థా విధానములు లేకుండినవి. సంఘ సమూహములు వారి సమిష్టి లక్ష్యమును సాధించు నిమిత్తమై కలిసికట్టుగా పనిచేయుచుండినవి (2 కొరింథీయులకు 8; 9 చూడుము), కానీ ప్రతి సంఘము దాని దాని స్వతంత్రమును కాపాడుకొనుచుండినది. క్రీస్తు తన సంఘమునకు "కాపరులు" లేక "పైవిచారణకర్తలు" లేక "పెద్దలు" అను వరములను ఎప్పటికీ ఇచ్చాడు ఏలయనగా సంఘము ఎన్నడును వారి పనుల విషయమైన దాని అవసరమును మించి ఎదుగదు.

"అపొస్తలులు," "ప్రవక్తలు," మరియు "సువార్తికులకు" సంబంధించిన గ్రీకు పదముల వలె గాక, **ఉపదేశకులు** అని అర్థమిచ్చు గ్రీకు పదమునకు ముందు ఒక ఉపపదము లేదు. "కాపరులు" మరియు "ఉపదేశకులు" ఒకే కోవకు చెందినవారనియు, గనుక అనువాదము "కాపరులైన ఉపదేశకులు" అయియుండవలెననియు కొందరు వ్యాఖ్యానకర్తలు నమ్ముదురు. స్థానిక సంఘములో ఈ ఇరువురు నిర్వహించు పనులు దగ్గర దగ్గరగా ఉంటున్నాయి, ఈ హేతువునుబట్టియే కాబోలు ఒకే ఒక ఉపపదమున్నది.[14] కాపరులందరు కూడ ఉపదేశకులై యుండిరి (1 తిమోతి 3:2), కానీ ఉపదేశకులందరును కాపరులై యుండిరని చెప్పుటకు ఎటువంటి సూచనయైనను లేదు.

ఒక "ఉపదేశకుడు" ఇతరులకు దేవుని వాక్యములో గల ఆదేశములను తెలియజెప్పుచుండినవాడై యుండెను (అపొస్తలుల కార్యములు 18:11). *Didaskalos* అను గ్రీకు పదము క్రొత్త నిబంధనలో ప్రాముఖ్యతగల పదమై యున్నది మరియు అది నానావిధ రూపములలో ప్రయోగింపబడింది. విశ్వసనీయమైనవారై యుండి విశ్వసనీయమైన వారికి ఉపదేశించువారు కూడా దేవుని ప్రణాళికలో ఉండిరి (2 తిమోతి 2:2). ఉపదేశకులందరు ఒకే సందేశమును ఉపదేశించుట అత్యావశ్యకమైన విషయమై యుండింది (1 కొరింథీయులకు 4:17; 1 తిమోతి 1:3), మరియు అబద్ధ బోధకుల గూర్చిన హెచ్చరికలు చేయబడినవి (2 పేతురు 2:1). ఉపదేశించుట ఎంతో ఆత్మనిగ్రహముతో కూడిన బాధ్యతయై యుండింది గనుక యాకోబు, "... మీలో అనేకులు బోధకులు కాకుండుడని" సెలవిచ్చుచున్నాడు (యాకోబు 3:1). ఉపదేశములలో ఆజ్ఞలు,

హెచ్చరికలు, మందలింపులు, మరియు ఆదేశములు కలిసి యుండినవి (రోమీయులకు 2:18; కొలొస్సయులకు 3:16; 1 తిమోతి 4:11; 6:2).

ఆత్మ వరములలో ఒకటిగా (1 కొరింథీయులకు 12:28, 29), ఉపదేశించుటలో అద్భుతకరమైన బయల్పాటు మరియు ప్రచురణ ఉంది. ఏది ఏమైనా, వారికి ఆత్మ వరములు ఉండినవో లేదో అని చెప్పుటకు ఎటువంటి సూచనయైనను లేకుండానే వారు ఇతరుల నుండి నేర్చుకొనిన విషయాలను ఇతరులకు నేర్పించిన ఉపదేశకులు ఆది సంఘములో ఉండిరి.[15] వారు క్రీస్తునందు నూతనంగా కనుగొని ఆనందానుభూతి చెందుచుండిన జీవిత విషయాలు మరియు వాక్య ప్రకారము జీవించుట గూర్చి వారు ఇతర క్రైస్తవులకు బోధించారు (4:17-32 చూడుము). ఉపదేశకులు సంఘమునకు క్రీస్తు ఇచ్చిన వరములై యుండిరి ఎల్లప్పుడు వరములై యుందురు ఏలయనగా బయలుపరచబడిన దేవుని చిత్తము గూర్చి ఉపదేశించుట క్రైస్తవుల ఎదుగుదల కొరకు ఎల్లప్పుడును ముఖ్యమైన విషయమై యుండును (1 పేతురు 2:2).

### క్రీస్తు ఇచ్చిన వరముల యొక్క ఉద్దేశము (4:13)

**[13]పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ...**

**వచనము 13.** ఆ తరువాత సంఘమునకు క్రీస్తు వరముల నిచ్చుటలో గల కారణములు పౌలు తెలియజెప్పుచున్నాడు. NASB బైబిలు భాషాంతరీకరణము వరములు ఇవ్వబడుటలో గల రెండింతల హేతువును తెలియజెప్పుచున్నదని అర్థమగుచున్నది, కానీ గ్రీకు గ్రంథ పాఠము మూడింతల హేతువును నివేదించుచున్నది. ఈ వచనము *pros*, "ఏలయనగా" తో (... నట్లు) మొదలగుచున్నది (NASB), కానీ తరువాతి రెండు పదజాలములు *eis* ("లోనికి" లేక "వైపు"తో) మొదలగుచున్నవి. *Pros* ఒక సారి ఉపయోగింపబడి, *eis* రెండు పర్యాయాలు ఉపయోగింపబడుటలో ఎటువంటి ప్రాముఖ్యత లేనప్పటికిని, NASB అనువాదకులు వరములు ఇవ్వబడుటలో గల ఉద్దేశమును ద్విగుణితమునకు తగ్గించునట్లు వారిని నడిపించింది ఈ వాస్తవమే కావచ్చును. రోమీయులకు 3:25, 26లో, ఒక వచనములో దేవుని నీతిని పరిచయము చేయుటకు పౌలు *pros* ను ఉపయోగించాడు. 12వ వచనములోని ఉపసర్గములలో గల మార్పు, వరము లివ్వబడుటలో గల ఉద్దేశమును గుర్తించుటకు మూడు ఉపసర్గ పదజాలములను అనుమతించుచుండిన సందర్భములో, కేవలము శైలిలో ఒక సామాన్య తేడాయై యుండవచ్చును.

మొదటిగా, క్రీస్తు అనుగ్రహించిన వరములు **పరిశుద్ధులను సంపూర్ణులుగా చేయుట కొరకు** ఇవ్వబడినవి. "సంపూర్ణులుగా చేయుటకు" అని అనువదింపబడిన గ్రీకు నామవాచక పదము *katartismos*, క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే అగుపిస్తుంది. సంపూర్ణముగా సిద్ధము చేయు కార్యము, "పరిపూర్ణముగా ఆయత్తముగా చేయుట మరియు సంపూర్ణముగా సిద్ధము చేయుట" అని దీని అర్థమై యున్నది.[16] పౌలు రచనలలో క్రియా రూపము అనేక పర్యాయములు అగుపిస్తుంది. ఈ వచనములో, సంఘమునకు ఇవ్వబడిన వరములుగా పౌలు గుర్తించిన పరిచర్యలు సంఘ సభ్యులకు దేవుని విధానములలో శిక్షణ నిచ్చుట ద్వారా

వారిని పరిపక్వత లోనికి తెచ్చుట కొరకై ఉద్దేశింపబడినవనునది దానిలో గల అవగాహనయై యున్నది.

**పరిచర్య ధర్మము జరుగుటకు,** ఈ సందర్భములో పౌలు చేత ఉపయోగింపబడిన రెండవ ఉపసర్గ పదజాలమై యున్నది. నాయకత్వ పాత్రలు వహించువారు సంఘము పరిచారకులతో నింపబడినదై యుండుటకు సహాయము చేయుచుండవలెనని ఆయన వివరిస్తున్నాడు. ఇవ్విధమైన సేవ విషయంలో ఉపయోగింపబడిన గ్రీకు పదము *diakonia*, క్రొత్త నిబంధనలో నానావిధములుగా ఉపయోగింపబడింది. అది పౌలు పరిచర్యను (2 కొరింథీయులకు 3:8, 9; 4:1), అతని జతపనివారిని (1 కొరింథీయులకు 16:15), అర్ఖిప్పును (కొలొస్సయులకు 4:17), మరియు తిమోతిని (2 తిమోతి 4:5) సూచిస్తుంది. మార్కు 10:43లో "పరిచారకుడు" అని అనువదింపబడిన నామవాచక రూపము పరలోక రాజ్యములో అత్యంత గొప్పవారై యుండువారిని సూచిస్తుంది. అదే పదము ఒక ప్రభుత్వ అధికారి విషయంలో "పరిచారకుడు" అనియు (రోమీయులకు 13:3, 4), మరియు సంఘములోని ఒక డీకను విషయంలోను (1 తిమోతి 3:8) ప్రయోగింపబడింది. మొదటి శతాబ్దము నాటి సంఘములో పరిచారము చేయుట ఒక ప్రాముఖ్యమైన లక్షణమై యుండింది, మరియు "పరిచర్య ధర్మము" కొనసాగుచుండునట్లు సంఘమునకు క్రీస్తు వరముల నొసగాడు.

**క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును** క్రీస్తు సంఘమునకిచ్చిన ఈ వరముల ఉద్దేశమును వర్ణించుటకు ఉపయోగింపబడిన మూడవ ఉపసర్గ పదజాలమై యున్నది. "క్షేమాభివృద్ధి చెందుట" *oikodomē* యొక్క అనువాదమై యుండి రూపకాలంకారముగా "ఒక ఇంటిని నిర్మించుటను" సూచిస్తుంది.[17] ఇచ్చట ప్రయోగింపబడిన విధంగా, ఈ పదము "ఆధ్యాత్మిక వికాసము" అని అర్థమిచ్చుచున్నది.[18] మరియు సంఘమునకియ్యబడిన ఈ వరములు సంఘములోని, అనగా క్రీస్తు శరీరములోని సభ్యుల ఆధ్యాత్మిక ఎదుగుదలను ప్రోత్సాహించుట కొరకు రూపొందింపబడినవని కూడా సూచిస్తుంది (1:22, 23 చూడుము).

అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, మరియు ఉపదేశకులు – వీరందరు చేసిన పనుల ద్వారా సంఘము వ్యవస్థాపింపబడిన తొలి దశాబ్దములలో అది సరైన విధంగా పనిచేయకుండునట్లు క్రీస్తు సంఘమును సన్నద్ధం చేసాడు. ఈ ప్రక్రియలో కలిసియుండిన అద్భుతకరమైన అంశములు (సందేశమును బయలుపర్చుచు అట్టి సందేశమును నిశ్చయపర్చుటకు అద్భుతకార్యములు చేయబడుటకైన ప్రేరేపణ) క్రొత్త నిబంధనలోని పుస్తకములు పూర్తిచేయబడి ధృవీకరింపబడిన బయల్పాటై, ప్రామాణిక లేఖనములుగా గుర్తింపబడు వరకు అగత్యమై యుండును. ("అదనపు అధ్యయనము కొరకు: ప్రామాణిక గ్రంథములు" చూడుము.) ఈనాడు, మరి ఎక్కువైన ప్రత్యక్షత, సరికదా అద్భుతకరమైన ధృవీకరణము అవసరములేదు ఎందుచేతననగా మనము అంతిమమైన, సంపూర్తియైన, మరియు సాధికారమైనదైన దేవుని వాక్యమును ప్రేరేపింపబడిన గ్రంథముగా కలిగియున్నాము (2 తిమోతి 3:16, 17; 1 పేతురు 4:11; యూదా 3).

## క్రీస్తు ఇచ్చిన వరముల యొక్క లక్ష్యములు (4:11-12)

### శిశువు ఎదిగి పరిపక్వత చెందుట (4:11, 12)

**11-12మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారునిగూర్చిన జ్ఞానవిషయములోను, ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను.**

**వచనములు 11, 12.** పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుట మరియు పరిచర్య ధర్మము జరుగుట **మనమందరము విశ్వాస విషయములో ఏకత్వము పొందువరకు** కొనసాగుచుండుటకు ఉద్దేశింపబడినవి. "వరకు" పొడిగింపును లేక కాలమునకు సంబంధించిన ఒక ఉపసర్గ పదమై, క్రీస్తు ఒసగిన వరములలోని అద్భుతకరమైన అంశము ఎంత కాలము నిలిచియుండునో సూచిస్తుంది. ప్రేరేపింపబడినవారు వారి ఉద్దేశమును నెరవేర్చుదురు, అప్పుడు ఈ వరము గతించిపోవును. ప్రత్యేక కార్యభారములను నిర్వర్తించు నిమిత్తము పంపబడినవారు సంఘములో ఎల్లప్పుడు ఉందురు, కానీ అపొస్తలత్వ వరము నిలిచిపోవుటకు రూపొందింపబడింది. ప్రవక్తలు కలిగియుండిన శక్తి మరియు ప్రగాఢ వాంఛతో మాటలాడువారు సంఘములో ఎల్లప్పుడు అవసరమై యుందురు, కానీ ప్రవచన వరము గతించిపోయింది. స్థానిక సంఘములలోను ప్రేషణ క్షేత్రములలోను దేవుని వాక్యమును బోధించుటకు సంఘమునకు సువార్తికులు మరియు ఉపదేశకులు ఎల్లప్పుడు అవసరమైన యుందురు, కానీ ఇప్పుడు వారి సందేశము సంపూర్ణము గావింపబడిన లేఖనములను అధ్యయనము చేయుట ద్వారా పొందినదై యుండవలెను. స్థానిక సంఘములను కాయుటకు కాపరులు ఎల్లప్పుడు అవసరమై యుందురు, కానీ వారు అర్హతలుగలవారుగా చేయబడి నియమింపబడుదురు గనుక వారు దేవుని వాక్యము ద్వారా బయలుపరచబడిన ఆదేశముల మేరకు సందేశములను అందించుచుందురు. పూర్తిగావింపబడిన క్రొత్త నిబంధన లేకుండా క్రైస్తవులుండినప్పుడు మరియు అద్భుతకార్యములు చేయగల వరములు అవసరమైయుండినప్పుడు, సంఘము దాని బాల్యదశలో ఉండిందని పౌలు తన మనస్సులో భావించాడు. సంఘము పరిపక్వత దశకు అభివృద్ధిచెందినప్పుడు, పూర్తి గావింపబడిన దేవుని ప్రత్యక్షతతో, అద్భుతకరమైన ఈ వరములు నిలిచిపోవును.

బాల్య దశలో నుండిన సంఘము సమైక్యతను మూడు విధాలుగా సాధించవలసి యుండింది. మొదటిది, సభ్యులు "విశ్వాస విషయములో ఏకత్వము పొందవలెను" "విశ్వాసము" (*pistis*) అను పదమునుబట్టి "పరిశుద్ధులకు, అనగా క్రైస్తవ మతమునకు, ఒక్కసారే అప్పగింపబడిన విశ్వాసము" (యూదా 3) అని పౌలు భావించాడు. "విశ్వాసము" అను పదము నామవాచకమునకు ముందు నిర్దిష్టోపపదము ఉన్న చోటెల్లా క్రొత్త నిబంధనలో ఈ విధంగా తరుచుగా ఉపయోగింపబడింది (అపొస్తలుల కార్యములు 6:7; 13:8; 14:22; గలతీయులకు 1:23; 6:10 చూడుము). ఫిలిప్పీయులకు 1:27లో, పౌలు "విశ్వాసము"ను "సువార్త"గా గుర్తించాడు. క్రొత్త నిబంధన పూర్తిచేయబడినప్పుడు,

సంఘమునకు మరియు సంఘము కొరకైన దేవుని సందేశము ఏకీకరింపబడి యుండింది; కాబట్టి, "విశ్వాసవిషయములోని ఏకత్వము" సాధింపబడుతుంది.

సంఘము **దేవుని కుమారుని గూర్చిన** జ్ఞానవిషయములో కూడా ఏకత్వమును సాధించవలసి యుండింది. మరొక పర్యాయము, పూర్తి చేయబడిన క్రొత్త నిబంధన సంఘము క్రీస్తును గూర్చి తెలిసికొనగలిగిన సమస్తమును సమకూర్చుతుంది. క్రొత్త నిబంధన వ్రాయబడి సంకలనము చేయబడినప్పుడు "విశ్వాసము" మరియు "జ్ఞానము" సంఘమునకు ఎల్లకాలము నిమిత్తము బయలుపరచబడును.

సంఘము సంపూర్ణతలో అగుపించు ఏకత్వమును సాధింపవలసి యుండింది. **సంపూర్ణ పురుషులము** అను మాటల్లో ఇది సంక్షిప్తంగా తెలియజెప్పబడింది. "సంపూర్ణ" (*teleios*) అను పదము "పరిపూర్ణమైన" లేక "పూర్తిగా నున్న" అను అర్థమిచ్చుచున్నది.[19] ఇంకా, *teleion* అను పదము "వయోజనుడు, నిండుగా ఎదిగిన, ... ఇది చిన్న పిల్లలు అను పదమునకు వ్యతిరేకమైన దానిని సూచిస్తుంది"; "పాపము లేని" (*anamartētos*) వంటి పరిపూర్ణతతో దీని విషయంలో తికమక పడకూడదు.[20] పౌలు విశేషంగా సంఘములోని ఒక్కొక్క సభ్యుని గూర్చి కాదు, కానీ ఆయన సార్వత్రిక సంఘము గూర్చి ఆలోచించుచుండెను. ఆయన అంతకు మునుపు "మనమందరము" – అనగా, సంఘము ఒక సమూహంగా, అది దేవుని నుండి కలుగు వ్రాత మూలకమైన బయలుపాటుతో దాని సంపూర్ణతకు చేరుకొనుచు, అద్భుతకార్యముల వరము ఇంకా అవసరము లేనిదై యుండునని ప్రస్తావించాడు.

**అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు** ఇది ఇప్పుడే పేర్కొనబడిన "సంపూర్ణ పురుషుని" గూర్చిన ఒక పొడిగింపై యున్నది. పౌలు సంఘమును 2:15లో "ఒక్క నూతన పురపుషుడు" అనియు 1:23లో "క్రీస్తు సంపుర్ణత" అనియు వర్ణించాడు. దాని సంపూర్ణత "ఉన్నతి"లో, సంపూర్తి చేయబడిన బయలుపాటును కలిగియుండి, సంఘము అది ఏమై యుండవలెనని ఉద్దేశింపబడిందో అదే అయ్యింది, అనగా, "క్రీస్తు సంపూర్ణత" అయ్యింది. "సంపూర్ణత" దేవుని ప్రణాళికలో ఆది నుంచే ఉన్నది (1:23; 3:8–11 చూడుము). సంఘము సంపూర్తి చేయబడిన క్రొత్త నిబంధన కలిగియుండినందు వలన దానికి అద్భుత కార్యములు చేయు వరములు యిక మీదట అవసరములేనప్పుడు, అది దాని సంపూర్ణతా స్థితికి చేరుకొన్నది.

### శరీరములోని ప్రతి అవయవము యొక్క ఎదుగుదల (4:14–16)

**14అందువలన మనమిక మీదట పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయో పాపములచేత వంచనతోను, తప్పుమార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడినవారమైనట్లుండక, 15ప్రేమ గలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము. 16ఆయన శిరస్సయి యున్నాడు, ఆయననుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది.**

**వచనము 14.** పౌలు అది యింకను సంపూర్ణతా స్థితికి చేరుకొనక బాల్య దశలోనే ఉన్న సంఘమునకు వ్రాయుచుండినప్పటికిని, **అందువలన, మనమిక మీదట పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయోపాయముల చేత వంచనతోను తప్పుమార్గమునకు లాగు కుయుక్తితోను గాలికి కొట్టుకొనిపోవునట్లు కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడినవారమైనట్లుండక** అని చెప్పుచున్నాడు. ఏది యథార్థమైన ఉపదేశమో ఏది కాదో సంఘము ఎలా తెలుసుకొంటుంది? సంఘము దాని బాల్య దశలో ఆత్మ వరములు కలిగియుండింది, "ఆత్మలను వివేచించుట" వాటిలో ఒకటి (1 కొరింథీయులకు 12:10), సత్యమేదో అబద్ధమేదో వివేచించి తెలుసుకొనుటకు ఇది తోడ్పడింది. క్రొత్త నిబంధన పూర్తి చేయబడుటతో, సత్యమేదో అసత్యమేదో వివేచించడానికి వాక్యము ప్రామాణికమైనదౌతుంది.

ఈ సూత్రము గూర్చి పౌలు ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలో ఇలా చెప్పుచున్నాడు:

> ఇదివరకే నేను గెలిచితి ననియైనను, ఇదివరకే సంపూర్ణ సిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుటలేదు గాని, నేను దేనినిమిత్తము క్రీస్తు యేసుచేత పట్టబడితినో దానిని పట్టుకొనవలెనని పరుగెత్తు చున్నాను. సహోదరులారా, నేనిదివరకే పట్టుకొని యున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయు చున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు, క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాను. కాబట్టి మనలో సంపూర్ణుల మైన వారమందరము ఈ తాత్పర్యమే కలిగియుందుము. అప్పుడు దేనిగూర్చియైనను మీకు వేరు తాత్పర్యము కలిగియున్న యెడల, ఆదియు దేవుడు మీకు బయలుపరచును (ఫిలిప్పీయులకు 3:12–15).

*క్రొత్త నిబంధన గ్రంథం అనుగ్రహింపబడింది గనుక, సంఘము "ఇదివరకే" సంపూర్ణతను సాధించింది, కానీ అనేక మంది సభ్యులు వ్యక్తిగతముగా "యింకను" సంపూర్ణులు కాలేదు.*

పౌలు సంఘము యొక్క సంపూర్ణత గూర్చి మాటలాడినప్పుడు, "సంపూర్ణ పురుషులము" అని ఏక వచన పదజాలమును ప్రయోగించాడు; కానీ ఆయన సంఘ సభ్యుల గూర్చి మాటలాడుచుండినప్పుడు, "పిల్లలు" అను బహు వచన పదజాలమును ప్రయోగించాడు. సత్యమును ఎరిగియుండి సంపూర్ణులై యుండిన క్రైస్తవులు తుఫాను చెలరేగిన సముద్రములో అటు ఇటు ఎగురగొట్టబడుచు, ఎదురుగా వచ్చు అబద్ధ బోధలను గాలులు మరియు అలల చేత వారి గమ్యము నుండి కొట్టుకొనిపోవుచుండు నావల వలె ఉండరు.

సంఘము యొక్క ఆది కాలములో సహితము అబద్ధ బోధకులుండిరి, గనుక పౌలు వారి విషయంలో ఒక హెచ్చరికను జారీ చేసాడు. వంచిస్తూ, ఉపాయంగా స్వప్రయోజనం కొరకు ఉపయోగించుకొంటూ, మరియు గడుసుతనముగలవారై యుండి, **మాయోపాయముల చేతను, తప్పు మార్గమునకు లాగు కుయుక్తితోను,** పరిణితి చెందని క్రైస్తవులు వారి వైపు మళ్లునట్లు సానుకూలము చేసుకొనుటకు వారు సకల ప్రయత్నాలు చేసారు. ఈ అబద్ధ బోధకులు సాతాను సాధనములై యుండిరి, ఎందుచేతననగా వారు మోసమును, నిపుణతను, మాయమాటలను, మరియు కుయుక్తులను ఉపయోగిస్తారు (యోహాను 8:44; 2 కొరింథీయులకు 2:11; 11:3; ఎఫెసీయులకు 6:11; 1 తిమోతి 4:1 చూడుము). పౌలును మరియు ఆయన బోధలను వ్యతిరేకించారు, క్రొత్త నిబంధన పూర్తిచేయబడినప్పుడు

దాని సందేశము గూర్చి వాదోపవాదాలు చేసారు. అబద్ధ బోధల వలన పొరపాట్లు చోటుచేసుకొన్నాయి, గనుక దీనికి విరుగుడు మందుగా వారు క్రీస్తునందున్న సత్యములో సంపూర్ణలగుచు (4:20, 21) సత్యము చెప్పుచుండవలెనని (4:15) పౌలు ఎఫెసీయులకు క్రైస్తవులకు సూచించాడు.

**వచనము 15.** మొదటిదిగా, ఈ క్రైస్తవులు చేయవలసి యుండిన దానికిని, అబద్ధ బోధకులు చేయుచుండిన దానికిని మధ్య గల తారతమ్యము గమనింపబడుతుంది: **ప్రేమ గలిగి సత్యము చెప్పుచుండవలెను.** ఇచ్చట చెప్పబడుచున్న "సత్యము" దీనికి ముందటి వచనంలో వర్ణింపబడిన పొరపాట్లకు వ్యతిరేకమైన విషయమై యున్నది, మరియు "ప్రేమ గలిగి" అను మాటలకును "కుయుక్తితో" అను మాటలకును మధ్య గల తారతమ్యము కూడ గమనించనగును. ఎఫెసీయులు విని విశ్వసించింది "సత్యము" అయియుండింది: రక్షణ సువార్త (1:13). సత్యమును అంగీకరించినందునుబట్టి, వారు "ప్రేమ గలిగి" సత్యమునే మాటలాడవలసి యుండింది. ఈ విధంగా, నేర్చుకున్నవారు మరియు నేర్పించినవారు క్రీస్తు నందలి సంపూర్ణతకు ఎదుగగలరు. సత్యము ఎల్లప్పుడు "ప్రేమ గలిగి" మాట లాడుకొనబడుచుండవలెను, మరియు పొరపాటు ఎన్నడును పొగరుతో ఖండింపబడకూడదు. ప్రేమ గలిగి చెప్పుకొనబడు సత్యము పొరపాటుపై విజయాన్నిస్తుంది మరియు సంఘము యొక్క సంఖ్యాపరమైన మరియు ఆధ్యాత్మికమైన సదాకాల ఎదుగుదలకు హామీ ఇస్తుంది, అది వ్యక్తిగతంగాను సామూహికంగాను జరుగుతుంది. ఎదుగుదల సందర్భములో సంఘమును ఒక కట్టడముగా వివరిస్తూ పౌలు చెప్పిన విషయానికి ఈ అర్థవివరణము సరిగ్గా సరిపోతుంది (2:20, 21 చూడుము).

తరువాత, **క్రీస్తు వలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము, ఆయన [క్రీస్తు] శిరస్సయియున్నాడు** అని పౌలు వ్రాయుచున్నాడు. సంఘ జీవితములోని ప్రతి ఒక్క విషయములోను, దేవుడు తన నిత్య సంకల్పము చొప్పున ప్రణాళిక వేసిన సంఘము లోనికి సభ్యులు ఎదుగుచున్నవారై యుండాలి (3:8–11 చూడుము). "లో" (*eis*) అనునది "శిరస్సైయున్న క్రీస్తు" సంఘములోని "సభ్యుల ఎదుగుదల యొక్క లక్ష్యము మరియు ఆశయమై" యున్నాడని సూచిస్తుంది.[21] క్రైస్తవులు క్రీస్తు సారూప్యము లోనికి ఎదుగుచుండవలెనని పౌలు నొక్కివక్కాణించుచుండలేదు (ఇది లేఖనములలో సమర్థింపబడిన ఒక వాస్తవమై యున్నది – రోమీయులకు 8:29; 2 కొరింథీయులకు 3:18; ఫిలిప్పీయులకు 2:5; 1 పేతురు 2:21); కాని విశేషంగా, "మన ఎదుగుదలను సాధ్యము చేయు కృప లేక శక్తి యొక్క వనరునకు మూలాధారము మరియు మన ఎదుగుదల దాని ప్రతి దశలోను నేతృత్యము వహింపబడవలెనని వెదకుచు ఆ నేతృత్యము యొక్క లక్ష్యము మరియు ఆశయమై" యున్నాడని ఆయన క్రీస్తున గూర్చి చెప్పుచుండెను."[22]

**వచనము 16.** క్రీస్తును శిరస్సై యున్నాడని పేర్కొనిన మీదట, పౌలు, **ఆయన నుండి సర్వ శరీరము చక్కగా అమర్చబడి, ... ప్రతి కీలు వలన గలిగిన బలముచేత అతుకబడి ...** అని చేర్చాడు. పౌలు "శరీరము" అను పదమును సంఘమునకు ప్రతిరూపముగా తన రచనలలో అనేక చోట్ల ప్రయోగించాడు (రోమీయులకు 12; 1 కొరింథీయులకు 12; కొలొస్సయులకు 2:18, 19 చూడుము), ముఖ్యంగా ఎఫెసీ పత్రికలో (1:22, 23; 4:4, 11, 12). సంఘము సమైక్యముగా ఉంటూ అది పిలువబడిన పిలుపునకు తగినట్లుగా

నడుచుకొనవలసి యున్నట్లుయితే, సంఘ ఎదుగుదలకు సంబంధించి ఈ వచనములో పౌలు నివేదించిన ప్రాముఖ్యమైన సూత్రమును అది అర్థంచేసికొనాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. క్రీస్తు శరీరము, అనగా సంఘము, క్రీస్తు ద్వారా, అనగా శరీరమునకు శిరస్సైయున్న వాని ద్వారా పనిచేయుటకు మరియు క్రీస్తు నుండి ఎదుగుటకు శక్తి పొందినదని పౌలు ఉద్ఘాటించాడు.

"అమర్చబడి" అని అనువదింపబడిన గ్రీకు పదము (*sunarmologeō*), "అతి దగ్గర దగ్గరగా జోడించుట" అని అర్థమిచ్చుచున్నది. ఈ ప్రక్రియ నిరంతరము కొనసాగుచుండునదని వర్తమానిక అసమాపక క్రియా విశేషణ రూపము సూచిస్తుంది. "అతుకబడి" (*sumbibazō*) అను పదము కూడా వర్తమానిక అసమాపక క్రియా విశేషణ రూపమై యుండి, "ఐక్యపరచుట లేక అతి దగ్గర దగ్గరగా ఉండునట్లు అల్లుట" అని అర్థమిచ్చుచున్నది.[23] అది "తరుచుగా సమాధానపరచబడు సందర్భములలో ప్రయోగింపబడు" ఒక పదమై యున్నది.[24] మొదటి అసమాపక క్రియా పదము, సంఘము ఒక కట్టడము వంటిదని ఉదాహరణంగా చిత్రీకరింపబడిన రూపకాలంకార సందర్భములో, పౌలు చేత ఇదే పత్రికలో ఇంతకు మునుపు ప్రయోగింపబడింది. క్రైస్తవులు, ఒక "కట్టడములోని ఇటుకల వలె, **ఆత్మ"** మూలముగా దేవునికి నివాసస్థలమై యుండునట్లు "అమర్చబడుచుండిరని" ఆయన చెప్పాడు (2:21, 22). రెండవ అసమాపక క్రియా విశేషణ పదము కొలొస్సయులు "... శిరస్సును హత్తుకొని ... ఆ శిరస్సు మూలముగా సర్వశరీరము కీళ్ల చేతను నరముల చేతను పోషింపబడి అతుకబడినదై దేవుని వలన కలుగు వృద్ధితో అభివృద్ధిపొందుచున్నదై యుండవలెనని" పౌలు చూపించిన సందర్భములో ఆయన చేత ప్రయోగింపబడింది (కొలొస్సయులకు 2:18, 19).

"ప్రతి కీలు" (*haphē*), "నరముల చేత" (*sundesmos*) అని పేర్కొనబడింది (కొలొస్సయులకు 2:18, 19), జోడించి శరీరము బలముగా అతుకబడి యుండునట్లు చేయు వ్యవస్థల గూర్చిన ఒక ప్రస్తావమయ్యె యున్నది. సర్వశరీరము దాని అవయవములు మరియు నరముల చేత అతుకబడుట ద్వారా క్రీస్తు, శిరస్సైయున్నవాడు, సంఘము అనగా తన శరీరము ఎదుగుటకు దానికి జీవము, బలము, మరియు శక్తిని "సమకూర్చును."

**ప్రతి అవయవము తన తన పరిమాణముచొప్పున పనిచేయుచుండగా** సంఘములోని ప్రతి సభ్యుని యొక్క ముఖ్యమైన స్థానము మరియు పని గూర్చి ఎఫెసీయులకు గుర్తుచేయుచుండిన ఒక విషయమై యుండింది. శరీరము గుండా ప్రవహించుచుండు ఎదుగుదల కొరకైన బలము శిరస్సు నుండి సమకూర్చబడుతుంది. ఏది ఏమైనా, శరీరము సరైన విధంగా ఎదుగవలెనంటే శరీరములోని ప్రతి అవయవము పాల్గొనుట ఆవశ్యకమై యున్నది. ప్రతి అవయవము, తరుణము లేదా తలాంతులో అది ఎంత పరిమితమైనదైనా దానితో నిమిత్తము లేకుండా, తనను తాను ప్రాముఖ్యమైన భాగముగా పరిగణించుకొనవలెను.

ప్రతి అవయవము తన తన పనిని నిర్వహించునప్పుడు మరియు అందుకు అవసరమైన శక్తిని క్రీస్తు సమకూర్చునప్పుడు, ఈ రెండింటి సమ్మిళితము **ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసుకొనుచున్నది.** సంఘము సంఖ్యాపరంగాను ఆధ్యాత్మికంగాను ఎదుగునట్లు క్రీస్తు శరీరము "కట్టబడుటకు" ప్రతి సభ్యుడు ఏదో ఒక

పనిని చేయుచుండును. పౌలు మరొక పర్యాయము "ప్రేమ" యొక్క ప్రాముఖ్యతను నొక్కివక్కాణించుచున్నాడు (4:2, 15), ఇది సంఘము యొక్క కార్యకలాపముల గుణగణమై యుండును. ప్రేమ లేకుండా, శరీరములో యథార్థమైన ఎదుగుదల ఉండనేరదు. "ప్రేమ ఈ శరీరము యొక్క ప్రాణాధారమైన రక్తమై యున్నది, కాబట్టి, అది ఎంత మేరకు దాని ప్రేమ చేత గుర్తింపబడుచున్నదో" యను విషయము సంఘ ఎదుగుదలను అంచనా వేయుటకు పనికివచ్చు అంతిమ గీటురాయియై యుంటుంది.[25] ప్రేమ "సంపూర్ణతకు అనుబంధమై" యున్నది (కొలొస్సయులకు 3:14).

"ప్రేమ యందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసుకొనుచున్నదని" పేర్కొంటూ, ఎఫెసీయులు "వారు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా ఎలా నడుచుకొనవచ్చునో" (4:1–3) యని ఆచరణాత్మకంగా చూపించిన పిదప, పౌలు ఈ విభాగాన్ని ముగించాడు. తగినట్లుగా నడుచుకొను వారి నడత సంఘములో నెలకొని యుండు ఐక్యము మరియు సంఘ సభ్యుల సంపూర్ణత, లేక పరిపక్వత చేత గుర్తింపబడుతుంది.

## అదనపు అధ్యయనము కొరకు:
## ప్రామాణిక గ్రంథము

"Canon" అను ఆంగ్ల పదము ఉత్పత్తియైన *kanōn* అను గ్రీకు పదము, తాపీపనివారు మరియు వడ్రంగులు వారు కట్టుచుండు గోడ లేదా వారు తయారుచేయుచుండు గృహోపకరణము నిటారుగా ఉన్నదో లేదో పరీక్షించుటకు వారి చేత ఉపయోగింపబడు ఒక కొలబద్ద యని అర్థమిచ్చుచున్నది.[26] ఈ పదము మొదట బైబిలు సంబంధమైన రచనల విషయంలో అంఫిలోయస్ లేక యూసిబియస్ చేత క్రీ.శ. మూడవ లేదా నాలుగవ శతాబ్దంలో ప్రయోగింపబడింది.[27] దీనికి ముందు, వారి కంటె ముందుండిన సంఘము మరియు యూదుల సమాజము పవిత్ర లేఖనములు (*hai graphai*) లేక పరిశుద్ధ లేఖనములు (*hagiai graphai*) అని వర్ణించాయి. ఈ పదములు బైబిలు విషయంలో గల దైవికమైన అధికారము యొక్క వాస్తవాన్ని సూచించాయి.

మనము "మోషే ధర్మశాస్త్రము మరియు ప్రవక్తల గ్రంథములు మరియు కీర్తనలు" పాత నిబంధన యని సంబోధించు ప్రేరేపింపబడిన రచనలను (లూకా 24:44) అపొస్తలులు మరియు యేసు పలుమార్లు ప్రస్తావించారు. లేఖనముల యొక్క దైవికమైన మూలము గూర్చి వారికుండిన వైఖరి 2 తిమోతి 3:16, 17లోను 2 పేతురు 1:19–21లోను ఉత్తమోత్తమంగా క్రోడీకరింపబడి యున్నది.

ఈ. ఆర్లి ఎల్లిస్ ఇలా చెప్పుచున్నాడు, "పాత నిబంధన గ్రంథములు కలిగియుండిన దైవికమైన అధికారము గూర్చి ఇతర యూదీయ గుంపులు ఘర్షణ పడినవని ఎటువంటి జాడనైనను ఆది క్రైస్తవ రచనలు బయలుపరచుట లేదు."[28] సంఘములో ప్రామాణిక గ్రంథము ("canon") అని ప్రయోగింపబడుచున్న పదము నేడు పరిశుద్ధ బైబిలులో చేర్చబడి యున్న పాత మరియు క్రొత్త నిబంధనల గ్రంథములను సూచించుచున్నది.

ప్రాథమికంగా, క్రొత్త నిబంధనలోని ఏ యే గ్రంథాలు ప్రామాణికమైనవై ఉన్నాయో

నిర్ధారించుటకు నాలుగు ప్రామాణిక కొలబద్దలు సంఘమునకు తోడ్పడినవి:

1. అపొస్తలికత్వము – పుస్తకము ఒక అపొస్తలుని చేత లేదా ఒక అపొస్తలుని సహచరుని చేత రచింపబడిందా?
2. విషయములు – ఎంపికచేయబడిన ఏ పుస్తకము లోపలి విషయాలైనను అపొస్తలికతత్వ పుస్తకముల యొక్క అదే స్థాయిలో ఉండినవా?
3. సార్వత్రికత – ఈ పుస్తకము సంఘము చేత సార్వత్రికముగా అంగీకరింపబడుచుండినదా?
4. ప్రేరేపణ – అది దైవికముగా ప్రేరేపింపబడినదని రూఢిపరచుటకు పుస్తకము ఏదైన రుజువును చూపించుచున్నదా?[29]

ఈ ప్రక్రియకు, ఆయన సంకల్పము సాధింపజేయబడుటకు తన అధికారమును ఉపయోగించి నియంత్రించు దేవుని కటాక్షము ఎల్లప్పుడు పనిచేయుచుండినదను వాస్తవమును మనము చేర్చవచ్చును. కాబట్టి, దేవుడు సరిగ్గా మనము కలిగియుండవలెనని ఆయన కోరిక విషయములనే మనకు అనుగ్రహించాడనియు, ఆయన తన వాక్యమును మన యొద్దకు తెచ్చునప్పుడు ఆయన ఉద్దేశించిన గ్రంథములను చేర్చాడు మరియు మినహాయించాడను ఆత్మవిశ్వాసమును మనము నిస్సంశయంగా కలిగియుండవచ్చును.

పరిశుద్ధ బైబిలులో గల పవిత్ర రచనల క్రమబద్ధతను ప్రశ్నించింది, పద్దెనిమిదవ మరియు పంతోమ్మిదవ శతాబ్దములలో పెల్లుబికిన హేతువాదస్ఫూర్తి మాత్రమే.

## అన్వయము

**దేవుడు సంఘమునకిచ్చిన వరములు (4:7–16)**

ఆది సంఘములో, ఆయన ప్రజలు ఆయన కోరికల మేరకు తగినట్లుగా నడుచుకొనుటకు నేర్చుకొనునట్లు దేవుడు ప్రత్యేకేర్పాట్లు చేసాడు. దేవుని వాక్యము సంపూర్తిగా బయలుపరచబడునంత వరకు అపొస్తలులు మరియు ప్రవక్తలు అవసరమై యుండిరి, కానీ వారు కలిగియుండిన అద్భుతకరమైన సామర్థ్యములు త్వరలోనే గతించిపోవును. సువార్తికులు, కాపరులు, మరియు ఉపదేశకులు అను శాశ్వతమైన వరములు ఎల్లప్పుడు ఆవశ్యకమై యుందురు. పరిశుద్ధులను సన్నద్ధం చేయడానికి, పరిచర్య పనులు చేయడానికి, మరియు సంఘమునకు ఆధ్యాత్మిక వికాసం కలిగించడానికి సంఘ నాయకులు ఈ రోజుల్లో పూర్తి గావింపబడిన క్రొత్త నిబంధనను ఉపయోగిస్తున్నారు. సంఘ సభ్యులు బాల్య దశలో నున్న సంఘములో ఆధ్యాత్మిక బాల్యము నుంచి వయోజనత్వమునకు ఎదుగునట్లును, సత్యమునకు మరియు అసత్యమునకు మధ్య నుండు తారతమ్యమును వివేచించునట్లును దేవుడు సంఘమునకిచ్చిన వరములు వారికి సామర్థ్యమును కలుగజేసాయి.

నేటి సంఘ సభ్యులు సత్యమును గౌరవించుచు, ప్రేమ కలిగి సత్యమును పలుకుచు, సభ్యులందరు స్థానిక సంఘ సమూహము యొక్క కార్యకలాపములలో చురుకుగా పాల్గొనునట్లు ఒకరి నొకరు ప్రోత్సాహించుకొనుచుండగా, సంఘము ఎదుగుచు సంపూర్ణతకు చేరుకొంటుంది.

జేయ్ లాక్‌హార్ట్

**సంఘము ఎలా సంపూర్ణతమైనదై యుండగలదు? (4:7-16)**

మనము ఇహలోకములో నిలిచియున్నంత కాలము పాపరహితమైన సంపూర్ణత సాధింపబడనేరదు. ఏది ఏమైనా, ఆయన సంఘము "పరిపూర్ణత" అని నిర్వచింపబడగల సంపూర్ణతను అభివృద్ధిచేసుకొనవలెనని యేసు కోరుచున్నాడు. క్రీస్తు శరీరములోని సభ్యులు దేవుడు వారికనుగ్రహించిన పాత్రలేమిటో గ్రహించి తదనుగుణంగా పని చేయుట ద్వారా దీనిని సాధింపవచ్చును. 4:7-16లో, బాల్య దశలో నున్న సంఘము ఉద్దేశపూర్వకంగా రూపొందింపబడిన దాని స్థితికి ఎలా చేరుకొనగలదో పౌలు వివరించాడు. ఈనాడు, మనము ఎదుగుచు ఇతరులు సహితము సమైక్యముతో, సంపూర్ణముగాను, మరియు స్థిరముగాను ఎదుగునట్లు మనము వారికి సహాయము చేయుట కొరకు మన సామర్థ్యములను ఉపయోగించుకొనవలెను.

పౌలు గమనార్హమైన ఒక మనఃకల్పనతో మొదలుపెట్టుచున్నాడు: "అయితే మనలో ప్రతివానికి క్రీస్తు అనుగ్రహించు వరముల యొక్క పరిమాణము చొప్పున కృప యియ్యబడెను. అందుచేత 'ఆయన ఆరోహణమైనప్పుడు, చెరను చెరగా పట్టుకొనిపోయి మనుష్యులకు ఈవులను అనుగ్రహించెనని' చెప్పబడి యున్నది" (4:7, 8). ఒక సైనికాధికారి తీవ్రమైన పోరాటమును ముగించుకొని, విజయీభవుడుగా తిరిగి తన స్వస్థలమునకు వచ్చుచున్న అభిప్రాయము ఈ వాక్యభాగములో అగుపిస్తుంది. సైనికాధికారి యొక్క గౌరవ సూచకముగా, కైసరు ఒక "విజయోత్సవ వేడుకను" ప్రకటిస్తాడు. ఆ సైనికాధికారి రోమా పట్టణంలోని వీధుల గుండా ఊరేగింపుగా తీసికొనిపోబడును. అతని వెనుక తన సైనికులుంటారు, చిట్టచివరి వరుసల్లో యుద్ధములో చెరగా పట్టుకొనబడిన వారు ఉంటారు. ఈ ఊరేగింపు కవాతు విధంలో నిత్య పట్టణ వీధుల గుండా వెళ్ళుతూ వంటే, ప్రజలు రోమీయుల విజయ కేరింతల కేకలు వేస్తారు: "జయం! జయం!" ఈ విజయోత్సవ వేడుక ముగిసినప్పుడు, యుద్ధములో కొల్లగొట్టబడిన సొమ్మును సైనికాధికారి తన సైన్యమునకు విభాగిస్తాడు, గనుక ప్రతి ఒక్కనికి విజయ బహుమానము ఇవ్వబడుతుంది.

ఇదే రీతిలో, దుష్టశక్తులతో పోరాడుటకు యేసు ఇహలోకమునకు దిగివచ్చుటను పౌలు చిత్రీకరిస్తున్నాడు. పోరాటము ముగిసినప్పుడు, విజయీభవుడు యేసే. విజయము ఆయనదే. అప్పుడు ఆయన మహిమలోనికి, నిజమైన నిత్య నివాసమునకు తిరిగి వెళ్లాడు, కొల్లగొట్టబడిన సొమ్మును తనతో కూడ తీసికొని వెళ్లాడు. దేవునికి అతి గొప్ప విరోధియైన వాని మీద సలిపిన పోరాటమును యేసు జయించి తిరిగి ఇంటికి చేరుకొన్నప్పుడు దేవదూతలు "జయం! జయం! అని బిగ్గరగా కేకలు వేయుచుండుటను మనము ఊహించుకొనవచ్చును.

యేసు ఊర్ధ్వలోకమునకు ఆరోహణమైనప్పుడు, ఆయన మనుష్యులకు వరముల నిచ్చాడని పౌలు చెప్పుచున్నాడు. ఆయన తన శరీరమునకు, అనగా సంఘమునకు ప్రత్యేక వరముల నొసగాడు. ఆయన సంఘము సంపూర్ణతకు చేరుకొనునట్లు సహాయకరముగా నుండవలెనని ఈ వరములు ఇయ్యబడినవి.

*క్రీస్తు తన సంఘమునకిచ్చిన వరములు* (4:13). పరిశుద్ధ బైబిలు **ఆత్మ**వరముల గూర్చి మాటలాడునప్పుడు, సాధారణంగా అది పరిశుద్ధాత్మ చేత ప్రజలకియ్యబడిన ప్రత్యేక సామర్థ్యములను సూచిస్తుంది. ఇచ్చట ఈ వరముల నిచ్చుచున్నవాడు ప్రభువని చిత్రింపబడుచున్నాడు. ఈ మనుష్యులు తామే, కేవలము వారి ప్రత్యేక సామర్థ్యములే

కాదు, యేసు తన శరీరమునకు ఒసగుచున్న వరములనుగా పౌలు తన కళ్ల ముందే ఊహించుకొనుచుండినవారై యుండిరి. సంఘమును బలముగా కట్టుటలో సహాయపడిన అనేక గుంపులు పేర్కొనబడినవి.

సంఘమున కియ్యబడిన మొట్టమొదటి వరము అపొస్తలులు. వారు తమ కళ్లారా చూచిన పునరుత్థానుడైన యేసును గూర్చి సాక్ష్యమిచ్చుట వారి పనై యుండింది (అపొస్తలుల కార్యములు 1:21, 22 చూడుము). వారు దైవికమైన ప్రేరేపణ చేత దేవుని చిత్తమును కూడ బయలుపర్చుచూ పునరుత్థానుడైన ప్రభువు నామములో అద్భుత కార్యములు చేయుట ద్వారా దానిని దృవీకరించారు.

అపొస్తలులకు తోడుగా *ప్రవక్తలు*ండిరి. వీరు దైవికముగా ప్రేరేపింపబడిన క్రైస్తవులై యుండి చాలినన్ని వ్రాత మూలక ఆధారాలు లేని మునుపటి ఆ రోజుల్లో సంఘమునకు దేవుని చిత్తమును బయలుపరచుచుండిరి. వారు పునరుత్థానుడైన యేసును చూచియుండాల్సిన అవసరం లేకుండింది, సరికదా వారు అద్భుత కార్యములు చేసారని కూడ మనము లేఖనాలలో నుంచి రుజువు చేయలేము. ఏది ఏమైనా, వారి పరిచర్య అత్యంత ప్రాముఖ్యమైనదై యుండింది. ఆది సంఘములో సమస్యలు తలెత్తినప్పుడు మరియు సరైన తీర్మానములు తీసికొనవలసిన పరిస్థితులు ఏర్పడినప్పుడు, సంఘము చేయాల్సిన విషయాల గూర్చి ప్రవక్తలు నేతృత్వము వహించుచుండిరి.

పౌలు యొక్క అదివరకటి సాక్ష్యము ప్రకారము (2:19, 20 చూడుము), మనము "క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద కట్టిబడిన" దేవుని యింటివారమై యున్నాము, క్రీస్తు శరీరము సంపూర్ణతకు చేరుకొనుటకు అపొస్తలలు మరియు ప్రవక్తల పని పూర్తిగా అత్యావశ్యకమైనదై యుండింది. బైబిలు సంబంధమైన అవగాహన చొప్పున అపొస్తలులు లేక ప్రవక్తలు లేకపోగా, వ్రాతమూలకంగా ఉన్న గ్రంథముల ద్వారా పరిశుద్ధులను సంపూర్ణులను గావించు వారి పరిచర్య కొనసాగుచునే యున్నది. మనము తెలిసికొనవలెనని వారు ఆశించినదంతా, వారు యివ్వగలిగిన ప్రతి సాక్ష్యము, మన కొరకు దేవుని వాక్యంలో గ్రంథస్థంచేయబడి యున్నది. సంఘమునకు క్రీస్తు వరములై యుండిన ఈ వ్యక్తుల ప్రయోజనము మనము బైబిలులోని వారి ఉపదేశములను అధ్యయనము చేయునప్పుడు సజీవముగా మన కళ్ల యెదుట నిలిచియుంటున్నది.

యేసు తన సంఘమునకిచ్చిన మూడవ వరము *సువార్తికులు.* "సువర్తమానమును మోసికొనిపోవువారుగా" అక్షరాలా, వీరు ఒక సమాజము వెంబడి మరొక సమాజమునకు వెళ్లారు, దేవుడు వారి కొరకు కలువరిలో నెరవేర్చిన కార్యము గూర్చి నశించినవారికి తెలియజెప్పారు. సంఘములోని ప్రతి సభ్యుడు తన విశ్వాసమును ఇతరులతో పంచుకొనాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి అప్పజెప్పబడి యున్నది. సౌవార్తీకరణములో ప్రత్యేకంగా సార్థకమైనవారై యున్న కొందరిని దేవుడు తన సంఘమునకు సమకూర్చాడు. అపొస్తలులు మరియు ప్రవక్తలు దేవుని సత్యమును బయలుపరచుట ద్వారా పునాది వేసారు; సువార్తికులు యుగయుగాలుగా అదే సత్యముతో ప్రజలను ప్రభువైన యేసు యొద్దకు నడిపిస్తూ ఈ పునాదిపై కట్టుచు వచ్చుచున్నారు.

యేసు తన సంఘమునకు *కాపరులను* మరియు *ఉపదేశకులను* కూడా ఇచ్చాడు.

సువార్తికుడేమో ఒక చోట నుండి మరొక చోటికి వెళ్లుచు ప్రజలను ప్రభువైన యేసు యొద్దకు నడిపించుచుండగా, కాపరులు మరియు ఉపదేశకులు ఒక్క చోటనే నిలిచియుండి నూతన విశ్వాసులను వారిని పెంచిపోషించవలసినవారై యుండిరి.

ఈ వరముల – అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, మరియు ఉపదేశకుల – సమష్టి ఆశయమును రెండు మాటల్లో సంక్షిప్తంగా చెప్పుకొనవచ్చును: "సత్యమును ప్రకటించుము!" ఇది "పరిశుద్ధులను సంపూర్ణులను గావించుట కొరకు" ఉద్దేశింపబడింది (4:12). దేవుని వాక్యమును బోధించుటకు వీరు లేకుండా, సంఘము ఎన్నటికిని సంపూర్ణతకు చేరుకొనజాలదు. ఈనాడు, సువార్తికులు, కాపరులు, మరియు ఉపదేశకులు సత్యమును వ్యాపింపజేయుటకు అత్యావశ్యకమై యున్నారు.

యేసు తన సంఘమునకిచ్చిన వీరు పరిచర్యలోని ప్రతి పనిని చేయరు, చేయలేరు. వారు సంఘము యొక్క పనులను చేయగలుగునట్లు పరిశుద్ధులకు దేవుని చిత్తమును బోధించుట వారి పనై యున్నది. "పరిచర్య ధర్మము జరుగుటకు" వారు పరిశుద్ధులను ఆయత్తము చేయవలెను (4:13). పరిశుద్ధులు ఈ పరిచర్యను ఎందుకు చేయవలెను? "క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకు" చేయవలెను (4:13).

*ఆయన సంఘము యొక్క లక్ష్యములు* (4:13). దీనంతటిలో క్రీస్తు ఒక ఉద్దేశమును కలిగియుండెను. సంఘ జీవితములో సభ్యులు నిర్దిష్టమైన హేతువుల నిమిత్తము పనులు చేయుచుండవలెనని ఆయన ఆశించాడు. దేవుని ప్రజలకు దేవుని సత్యము విషయంలో సరైన విధంగా శిక్షణ యియ్యబడినప్పుడు వారు తదనుగుణంగా ఆ సత్యము చొప్పున పనులు చేసినట్లయితే, మూడు ఫలితాలు మనమందుంటాయి.

(1) ఐక్యము. సంఘము విషయంలో క్రీస్తు యొక్క మొదటి లక్ష్యము, విశ్వాసవిషయములో అది ఏకత్వము పొందుట. "విశ్వాసము ఒక్కటే" అని పౌలు అదివరకే రచించాడు (4:5), కానీ ఆ సూత్రములో ఇమిడియున్న దానంతటిని ప్రతి ఒక్కరు తమ అవగాహనకు తెచ్చుకొనరు. సంఘము దేవుని వాక్యమును వినుచుండగా, క్రీస్తు సత్యము గూర్చి కలుగు సంపూర్ణ గ్రహింపు ఆధారంగా సంపూర్ణ ఏకత్వమునకు అది మరింత సన్నిహితమౌతుంది.

(2) సంపూర్ణత. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు వారిని ఆయత్తము చేయుట, రెండవ లక్ష్యము. సంపూర్ణత అనగా, "క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత" కలిగియుండుట యని పౌలు నిర్వచించాడు. అసంపూర్ణులైనవారు తమ్మును గూర్చియే చూచుకొనుచుందురు. వారు వారి సొంత అవసరములనే వెదకుచుందురు. సత్యములో సంపూర్ణులగుచున్న క్రైస్తవులు అంతకంతకు క్రీస్తునకు వలె అగుచుందురు.

ఒక శిశువు తనంతట తానుగా ఆహారమును భుజించ జాలదు. ఆ శిశువు చేతులు మరియు నోరు సహకరించవు. వాడు పాకలేడు లేదా నడువలేడు ఎందుకనగా వాని చేతులు మరియు కాళ్లు కలిసి ఎలా పనిచేయాలో వాటికి తెలియదు. కాలము గడిచిన కొలది, వాని చేతులు, కాళ్లు, నోరు, మరియు కళ్లు – అన్నీ కూడ శరీరము సంపూర్ణమైనదై దేవుడు దానిని రూపొందించిన విధానంలో పనిచేయునంత వరకు, ఇతోధికంగా కలిసి పనిచేయుటకు మొదలుపెట్టును.

గనుక సంఘము విషయంలో జరిగేది కూడ ఇదే. ప్రతి సభ్యుడు సంఘములో తన

వంతు పాత్ర ఏమైయున్నదో తెలుసుకొని అట్టి పనులను చేయుటకు మొదలుపెట్టి, సత్యము ప్రకారమైన విధానము చొప్పున ఇతరులకు పరిచర్య చేయుటకు మొదలుపెట్టినప్పుడు, సంఘము సంపూర్ణతకు చేరుకొనుటకు వాడు సహాయము చేయుచున్నవాడౌతాడు.

(3) స్థిరత్వము. పిల్లలకు వివేచనా శక్తి లేదు. మంచి చెడుల మధ్య గల తారతమ్యమును ఎలా కనుగొనాలో వారికి తెలియదు, తల్లిదండ్రులు తమ చిన్న బిడ్డలను గమనించుచుండనట్లయితే, వారు వారి చేతికందిన ప్రతి వస్తువును తీసికొని నోటిలో పెట్టుకొంటారు. వానికి వివేచనాశక్తి లేదు.

ఎఫెసీయులు ఆలాగుండ కూడదని పౌలు చెప్పుచున్నాడు: "అందువలన, మనమిక మీదట పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయోపాయుల చేత వంచనతోను, తప్పుమార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనివునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు అటు ఇటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడినవారమైనట్లుండక" (4:14). సంపూర్ణులైన క్రైస్తవులు వారికి ఎదురయ్యే ప్రతి నూతన మతపరమైన మహోాద్యము చేత ముగ్ధులై ఆకర్షింపబడరు. దానికి బదులుగా, వారు విశ్వసించుచున్న దాని మీదనే సుస్థిరంగా నిలిచియుండగల స్థిరమైన ఒప్పింపును కలిగియుందురు.

సంఘమునకు ఇవ్విధమైన సుస్థిరత్వము ఎలా లభిస్తుంది? పరిశుద్ధులకు దేవుని వాక్యము బోధింపబడుట కొనసాగుచునే యుండును గనుక వారు పరిచర్య పనులు చేయుటకు సిద్ధపరచబడుచుందురు. అప్పుడు వారు పొందిన ఆదేశాలను అమలుచేయుటకు అభ్యసిస్తారు. తత్ఫలితంగా వారు తమ ఒప్పింపులలో లోతుగా వేరుపారినవారై యుందురు.

*ఆయన సంఘము యొక్క ఎదుగుదల* (4:15, 16). శరీరము ఎదుగగలదు. సంఘము సంపూర్ణతకు చేరుకొనగలదు. ప్రతి సభ్యుడు దేవుని వాక్యము విని సంఘములో తన పాత్ర ఏమైయున్నదో తద్వారా తెలిసికొనినప్పుడు, దేవుడు తనకు అప్పగించిన పనిని నెరవేర్చుచు, ప్రతి సభ్యుడు ఇతర సభ్యులకు పరిచర్య చేసినప్పుడు, అది జరుగుతుంది. ఇదంతా జరిగినప్పుడు, అంతిమ ఫలితము ఎదుగుదలయే. సంఘములోని ప్రతి సభ్యుని జీవితములో ఆధ్యాత్మిక అభివృద్ధి కలుగుతుంది. ఈ ఆధ్యాత్మిక ఎదుగుదలకు యేసే మూలాధారమై యున్నాడు.

*ముగింపు.* పౌలు ఇచ్చట చెప్పుచుండిన సంఘము యొక్క ఎదుగుదల మరియు సంపూర్ణత సంఘ సభ్యుల సంఖ్య అధికమగుటకు సంబంధించినది కాదు. పౌలునకైతే, ప్రతి నూతన విశ్వాసి సంఘ జీవిత కార్యకాలపములలో కలుగజేసుకొనుచు దేవుని సత్యము చొప్పున తాను కలిగియున్న దానిని ఇతర క్రైస్తవుల జీవితములో ఉపయోగించినప్పుడే అది ఆరోగ్యమైన, ఎదుగుచున్న సంఘమై యుండింది. అది జరిగినప్పుడు, సంఘములో నెలకొను ఆధ్యాత్మిక వాతావరణము క్రైస్తవేతరులను ఆకర్షిస్తుంది గనుక అనేకులు రక్షింపబడుచు, ప్రభువు చేత సంఘము లోనికి చేర్చబడుచుందురు.

క్రిస్ బుల్లార్డ్

**యోగ్యమైన వైఖరులు (4:1–16)**

4:1–16లో, వారు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా ఎఫెసీయులు నడుచుకొనగల మూడు విధానములను పౌలు నొక్కివక్కాణించాడు. "సమాధానమను బంధము చేత **ఆత్మ**

కలిగించు ఐక్యమును కాపాడుకొనుటకు" మనము ప్రయాసపడునప్పుడు, అవే మార్గనిర్దేశక సూత్రములు మనకు కూడ వర్తిస్తాయి. మొదటిది, మన యెడల మనకు గల వైఖరి – వినయము (4:1–3). రెండవది, ఇతరుల యెడల మనము కలిగియున్న వైఖరి – సాత్వికము, అది దీర్ఘశాంతముతో కూడినది, ప్రేమతో ఒకనినొకడు సహించునదై యున్నది (4:1–3). మూడవది, మనము దేవుని వాక్యము యెడల కలిగియున్న వైఖరి – మర్యాద. మనము విశ్వసించుచు అభ్యసించుచున్న దాని విషయంలో లేఖనముల అధికారమును మనము గుర్తింపవలెను (4:4–16).

మనము పిలువబడిన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనుటలో మనము ఎలా జయప్రదమైనవారై యుండగలమో అధ్యాయం 4 మనకు తెలియజెప్పుచున్నది. మనము ఏడు "ఐక్య స్తంభములను" గౌరవించవలెను (4:4–6) మరియు సంఘము "విశ్వాస విషయములో ఏకత్వమును" సాధించునట్లు సహాయము చేయుటకు క్రీస్తు ప్రదానము చేసిన వరములను సద్వినియోగము చేసుకొనవలెను (4:7–13). ఇంకా, మనము సత్యమును తెలుసుకొనునట్లు, దేవుని వాక్యములో సంపూర్ణులము కావలెను (4:14), మరియు ఆ సత్యమును ప్రేమగలిగి చెప్పుకొనుచుండవలెను (4:15). మన వంతు పాత్రను మనము వ్యక్తిగతముగా నిర్వహించుట ద్వారా, శరీరము, అనగా సంఘము, "ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగజేసుకొనుచు" ఎదుగుచుండునట్లు మనలో ప్రతి ఒక్కరము సహాయము చేసినవారమౌతాము (4:16).

జేయ్ లాక్‌హార్ట్

---

సూచనలు

[1]Ethelbert W. Bullinger, *A Critical Lexicon and Concordance to the English and Greek New Testament* (London: Samuel Bagster and Sons, n.d.; reprint, Grand Rapids, Mich.: Zondervan Publishing House, Regency Reference Library, 1975), 888. [2]Ibid. [3]Andrew T. Lincoln, *Ephesians,* Word Biblical Commentary, vol. 42 (Dallas: Word Books, 1990), 242–43. [4]టార్గములు, యూదుల కొరకు, అనగా వారి మాతృభాష ఆ మీదట హెబ్రీ భాష కానిదై యుండినవారి కొరకు ఉద్దేశింపబడిన హెబ్రీ లేఖనముల యొక్క అరమెయిక్ భాషలోని అనువాదములు మరియు వివరములై యుండెను. (J. E. H. Thompson, "Targums," in *The International Standard Bible Encyclopedia,* ed. James Orr [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1939], 5:2910.) [5]S. D. F. Salmond, "The Epistle to the Ephesians," in *The Expositor's Greek Testament,* ed. W. Robertson Nicoll (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1967), 3:325. [6]Spiros Zodhiates, ed., *The Complete Word Study New Testament,* 2d ed. (Chattanooga, Tenn.: AMG Publishers, 1991), 907; కూడ చూడు Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 259. [7]Lincoln, 247. [8]Zodhiates, 891. [9]Bullinger, 607. [10]Zodhiates, 952.

[11]Bullinger, 257. [12]Ibid., 339. [13]Ibid., 246. [14]Lincoln, 250. [15]అపొల్లో, అకుల మరియు ప్రిస్కిల్ల, తుకికు, ఎపఫ్రా, మరియు అర్ఖిప్పుల గూర్చి యోచించండి (అపొస్తలుల కార్యములు 18:24–28; కొలొస్సయులకు 1:7; 4:7, 12, 17). [16]Bullinger, 580. [17]Ibid., 244. [18]Bauer, 696. [19]Bauer, 995. [20]Zodhiates, 886.

[21]Salmond, 336. [22]Ibid. [23]Kenneth S. Wuest, *Wuest's Word Studies from the Greek New Testament for the English Reader: Ephesians and Colossians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1953), 104. [24]Lincoln, 262. [25]Ibid., 264. [26]Henry Clarence Thiessen, *Intro-*

*duction to the New Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1943), 3. [27]E. Earle Ellis, *The Old Testament in Early Christianity: Canon and Interpretationin the Light of Modern Research* (Grand Rapids, Mich.: Baker Book House, 1991), 3. [28]Ibid., 7. [29]Thiessen, 10.